

విశాలాంధ్ర అనకాపల్లి

సోమవారం 22, ఏప్రిల్, 2024




## విద్యుత్ సరఫరాకు సత్వర చర్యలు

విశాలాంధ్ర - పాయకరావుపేట: పాయకరావుపేట 33/11 కె.వి. సబ్ స్టేషన్ లో బ్రేకర్ మరమ్మత్తులకు గురికావడంతో శనివారం రాత్రి పాయకరావుపేటలో విద్యుత్ సరఫరా పూర్తిగా నిలిచిపోయింది. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. విద్యుత్ సరఫరా అంతరాయంపై ప్రజలు విద్యుత్ అధికారులను ఫోన్ ద్వారా నిలదీయడంతో విద్యుత్ అధికారులు స్పందించి విశాఖపట్నం నుంచి రాత్రికి రాత్రే బృందాన్ని తెప్పించి మరమ్మతులు చేపట్టారు. ఆదివారం ఉదయం 8 గంటల నుంచి విద్యుత్ సరఫరాను పునరుద్ధించారు.

# ఆగని అక్రమ నిర్మాణాలు

### పట్టించుకోని అధికారులు
### పేట్రేగిపోతున్న నిర్మాణదారులు

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: అనకాపల్లి జోన్లో టౌన్ ప్లానింగ్ విభాగం నిద్రమత్తులో ఉంది. కళ్లెదుటే బహిరంగంగా నిబంధనలను బేఖాతరు చేస్తూ యదేచ్ఛగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నా పట్టించుకునే నాథుడే లేకపోవడం దారుణం. ఎవరికి ఫిర్యాదులు చేసిన, సమాచార హక్కు చట్టం ద్వారా సమాచారం అడిగినా వారి స్పందన మౌనమే.. అరకొర ప్లాన్లు తీసుకొని వాటితో రెసిడెన్షియల్ ప్రాంతాలలో కమర్షియల్ నిర్మాణాలు చేపట్టినా కూడా టౌన్ ప్లానింగ్ వార్డు సెక్రటరీల కు కనిపించకపోవడం విశేషం. నోటీసులు ఇచ్చాము చర్యలు తీసుకుంటున్నాము అని చెప్పడం తప్ప అనకాపల్లి జోన్‌లో చర్యలు తీసుకున్న సందర్భం ఒక్కటి కూడా లేదు. వార్డులలో పర్యవేక్షణ చేసే వార్డు సెక్రటరీలకి అక్కడ జరుగుతున్న అక్రమ నిర్మాణాలను మొదటిలోనే ఎందుకు నిలువరించలేకపోతున్నారు అనే ప్రశ్న సర్వత్ర వ్యక్తం అవుతుంది. చేతులు కాలిన తర్వాత ఆకులు పట్టుకున్న చందంగా టౌన్ ప్లానింగ్ సెక్రటరీల వ్యవహార శైలి ఉంది. టౌన్ ప్లానింగ్ సెక్రటరీలకు తెలిసే ఈ అక్రమ నిర్మాణాల పనులు జరుగుతున్నాయి అంటే నిజమే అనే భావన కలగక మానదు. కారణం వారు వ్యవహరిస్తున్న విధానమే. ఫిర్యాదుదారులు ఫిర్యాదు చేస్తే దానిపై స్పష్టమైన సమాచారం ఇవ్వకుండా కనీసం వారి ఫోన్ కూడా లిఫ్ట్ చేయలేని సెక్రటరీలు అనకాపల్లి జోన్లో కొంతమంది ఉన్నారు.

నిర్లక్ష్యమా.. నిర్మాణదారులతో లాలూచీయా అనే విషయాలపై వారే స్పష్టత ఇవ్వాలి.. పట్టణంలోని ఇండోర్ స్టేడియం వద్ద రెసిడెన్షియల్ ప్లాన్ తీసుకొని కమర్షియల్ భవనం నిర్మించమే కాకుండా అదనంగా మరొక ఫ్లోర్ వేసి ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించిన సదరు టౌన్ ప్లానింగ్ సెక్రటరీ స్పందించకపోవడం, దానికి కనీసం నోటీస్ సైతం ఇవ్వకపోవడం చూస్తే ఆ అక్రమ నిర్మాణంపై అతనికున్న మక్కువ బయటపడుతుంది. అదనపు ఫ్లోర్, ఆపై కమర్షియల్ నిర్మాణం అయినా కనిపించకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

ఇప్పటికైనా సదరు అక్రమ నిర్మాణంపై చర్యలు తీసుకొని తమ నిజాయితీని నిరూపించుకోవాలని అక్కడి స్థానికులు అధికారులను డిమాండ్ చేస్తున్నారు. ఇలా జోన్లో అనేక చోట్ల అక్రమ నిర్మాణాలు యదేచ్ఛగా జరుగుతున్న టౌన్ ప్లానింగ్ అధికారులు పట్టించుకోక పోవడంపై జోన్ పరిధిలో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## హైపర్ ఆది ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర - మునగపాక: మునగపాక మండలం నాగులాపల్లి, ఒంపోలు, అరబుపాలెం, మునగపాక గ్రామాలలో ఎలమంచిలి నియోజకవర్గ జనసేన పార్టీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి సుందరపు విజయ్ కుమార్, నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి ప్రగడ నాగేశ్వరావు, అనకాపల్లి పార్లమెంట్ అభ్యర్థి సీఎం రమేష్ సోదరుడు సీఎం రాజేష్ ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జనసేన పార్టీ స్టార్ క్యాంపైనర్ జబర్దస్త్ హైపర్ ఆది పాల్గొన్నారు. ఎన్నికల ప్రచార వాహనంపై ఆయా గ్రామాలలోని పురవీధుల్లో తిరుగుతూ గాజు గ్లాసు, కమలం పువ్వు గుర్తులను ప్రజలకు చూపిస్తూ ఈ గుర్తులపై ఓట్లు వేసి సుందరపు విజయ్ కుమార్‌ను శాసనసభ్యులుగా, సీఎం రమేష్‌ను పార్లమెంట్ సభ్యులుగా గెలిపించాలని ప్రజలను కోరారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని ఎందుకు ఓడించాలి ఎన్డీఏ కూటమిని ఎందుకు గెలిపించుకోవాలో ప్రజలకు క్లుప్తంగా వివరించారు. ఆయా గ్రామాలలోని ప్రజలు హైపర్ ఆదితో సెల్ఫీలు తీసుకుంటూ సందడి చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన, టీడీపీ, బీజేపీ పార్టీల ముఖ్య నాయకులు, కార్యకర్తలు, జన సైనికులు, తెలుగు తమ్ముళ్ళు, వీర మహిళలు, అభిమానులు పాల్గొన్నారు.

## నూకాంబిక అమ్మవారిని దర్శించుకున్న భరత్ దంపతులు

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: అనకాపల్లి తాకాశి వీధిలో కొలువైన శ్రీ నూకాంబిక అమ్మవారి పండగ మహోత్సవం సందర్భంగా అనకాపల్లి నియోజవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్ కుమార్ వారి సతీమణి నివేదిత ఆదివారం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు తాకాసి రాజేష్ భరత్ కుమార్ దంపతులను సాదరంగా ఆహ్వానించి శాలువతో ఘనంగా సత్కరించి అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌బిఎన్‌ఎస్‌పి పార్టీ అభ్యర్థిగా రవి నామినేషన్

విశాలాంధ్ర - వి.మాడుగుల: నవభారత నిర్మాణ్ సేవా పార్టీ తరపున మాడుగుల ఎమ్మెల్యే అభ్యర్థిగా మాడుగుల జగ్గన్న చావిడి ప్రాంతానికి చెందిన తాళ్ల రవి శనివారం మధ్యాహ్నం తమ నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారి జీవి.సత్యవేణికి అందించారు. పార్టీ వ్యవస్థాపకులు చింతాడ సూర్యం, జాతీయ అధ్యక్షుడు టమ్మాలి కాంతారావు ఆశీస్సులతో ఎమ్మెల్యేగా తనను పోటీ చేయమని బి - ఫారం అందించారని వారి ఆశీస్సులతో నామినేషన్ దాఖలు చేశానని తాళ్ల రవి విలేకరులకు తెలిపారు.

## అందరి చూపు అనురాధ వైపే..

విశాలాంధ్ర - వి.మాడుగుల: మాడుగుల నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున పోటీలో ఉన్న ఈర్లె అనురాధ వైపు నియోజకవర్గ ప్రజలు చూస్తున్నారు. అనురాధ తండ్రి ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడుకు మొదట మాడుగుల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించారు. తదనంతరం ముత్యాలనాయుడును అనకాపల్లి ఎంపీ అభ్యర్థిగా ఖరారు చేయడంతో మాడుగుల నుంచి ఆయన కుమార్తె అనురాధ పోటీ అనివార్యమైంది. అనురాధ పేరు ప్రకటించినప్పటి నుండి ఆమె నిత్యం ప్రజల్లో ఉంటూ వారిని కలుసుకొని సమావేశాలు నిర్వహించడం, ప్రచారాలు చేయడం చేస్తున్నారు. గ్రామాల్లో చురుగ్గా తిరుగుతూ వైసీపీకి మద్దతు ఇవ్వాలని అభ్యర్థిస్తున్నారు. తన తండ్రి హయాంలో నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని చెబుతూ తనను ఈసారి గెలిపించాలని అభ్యర్థిస్తున్నారు.

## సుందరపు, సీఎం రమేష్ గెలుపుకై ప్రచారం

విశాలంధ్ర - అచ్యుతాపురం: యలమంచిలి ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి సుందరపు విజయ్ కుమార్, ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్‌లను గెలిపించడానికి ప్రజల సిద్ధంగా ఉన్నారని పూడిమడక గ్రామ వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ మేరుగు ప్రవీణ్ కుమార్ అన్నారు. ఆదివారం పూడిమడక గ్రామంలో ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో గాజు గ్లాసు, కమలం పువ్వు గుర్తులకు ఓటు వేసి ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను గెలిపించాలని సూపర్ సిక్స్ పథకాల కోసం ప్రజలకు వివరిస్తూ జోరుగా ప్రచారం నిర్వహించారు. ప్రజల నుంచి మంచి స్పందన రావడంతో కూటమి అభ్యర్థులను గెలిపించడానికి ప్రజల సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు, నాయకులు చోడిపల్లి గంగరాజు, ఎరిపల్లి దేవుడు, మైలపల్లి కాశీరమణ, గంగిరి అప్పలరాజు, అర్జీల కాసుబాబు, ధోని చంటి తదితరులు పాల్గొన్నారు.

## తల్లి కోసం తనయుడు ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర - పాయకరావుపేట: కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి వంగల పూడి అనిత కోసం తనయుడు నిఖిల్ మండలంలోని పాల్తేరు గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ సైకిల్ గుర్తుపై ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు పెదిరెడ్డి చిట్టిబాబు, దేవవరపు రాజబాబు, బొంది కాశి విశ్వనాథ్, దేవవరపు వెంకట్రావు, చింతకాయల రాంబాబు, బుద్దాల శ్రీనివాసరావు, దేవవరపు రఘు, రవి రాజు, నారపరెడ్డి పద్మ, మానివెల్లి మహాలక్ష్మి, ఎగదాసు నానాజీ, వేముల వెంకటేశ్వరరావు, తాతారావు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిన ఘనత జగన్‌దే

### కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గంగాధర్

విశాలాంధ్ర - కశింకోట: ఒక్క ఛాన్స్‌తోనే రాష్ట్రాన్ని అతలాకుతలం చేసిన వ్యక్తి సీఎం వైఎస్ జగన్ అని అనకాపల్లి అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఐ.ఆర్.గంగాధర్ ఆరోపించారు. శనివారం ఉదయం అనకాపల్లి మండలం కృష్ణాపురం కాలనీలో ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఓటు వేసి ఇటు రాష్ట్రంలోనూ కేంద్రంలోను కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా గంగాధర్ మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా కేంద్రం నుంచి రావాల్సిన నిధులు తేవడంలో సీఎం జగన్ పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. రాష్ట్రం అప్పుల ఆంధ్ర ప్రదేశ్‌గా మారిందని ఎద్దేవా చేశారు. అభివృద్ధి లేకుండా రాష్ట్రం రావణ కాష్టంగ మండుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రానికి కొత్త పరిశ్రమలు తీసుకురావడంలో జగన్ పూర్తిగా విఫలమయ్యారని అన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగ యువత కన్నీరు పెడుతున్నారని గంగాధర్ అన్నారు. డీఎస్సీ పేరుతో దగా డిఎస్సీ తీసుకొచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో అనకా పల్లి జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి ఎగ్గాడ భాస్కరరావు, కశింకోట మండలం కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు సనేడ గజ్జాలు, అనకాపల్లి పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు దాసరి సంతోష్, రాష్ట్ర ప్రొఫెషనల్ కాంగ్రెస్ రాష్ట్ర కో-ఆర్డినేటర్, యువ న్యాయవాది అవినాష్ ఇళ్ళ, జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు కొల్లి సత్యరావు, కోశెట్టి బుజ్జి, మేడిశెట్టి సత్తిబాబు, నందికి విజయ్ కుమార్ పాల్గొన్నారు.

## వైసీపీ అరాచక పాలనను పారదోలాలి

విశాలాంధ్ర - పరవాడ: రాష్ట్రంలో జగన్ అరాచక పాలనను పారదోలేందుకు ప్రజలంతా సమాయత్తం కావాలని పెందుర్తి నియోజకవర్గం కూటమి అభ్యర్థి పంచకర్ల రమేష్‌బాబు పిలుపునిచ్చారు. ఆదివారం ఈ.భోనంగి తదితర గ్రామాల్లో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులతో కలిసి ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సంధర్భంగా పంచకర్ల మాట్లాడుతూ కూటమి అధికారంలోకి వస్తే మహిళల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందన్నారు. అన్ని వ్యవస్థలను నాశనం చేసిన వైసీపీ పాలనను గద్దెదింపాలని కోరారు. వచ్చే నెలలోఆ జరిగే ఎన్నికల్లో గాజుగ్లాసుపై ఓట్లేసి ఎమ్మెలేగా తనను, కమలం గుర్తుపై ఓట్లేసి ఎంపీగా సీఎం రమేష్‌బాబును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. కాగా పంచకర్లకు అడుగడుగునా ప్రజలు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ పైల జగన్నాధరావు, అనకాపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కన్నూరు వెంకటరమణ, జనసేన మండల పార్టీ అధ్యక్షుడు బొద్దపు శ్రీనివాస్‌కాసులు, పార్టీ జిల్లా కార్యదర్శి బుగిడి రామగోవిందరావు, టీడీపీ రాష్ట్ర బీసీసెల్ కార్యదర్శి అట్టా సన్యాసప్పారావు, మండల పార్టీ అధ్యక్షుడు వియ్యపు చిన్న, రావాడ సర్పంచ్ మోటూరు సన్యాసినాయుడు, మాజీ సర్పంచ్ గొర్లికనకారావు, మాజీ ఎంపీటీసీలు యాసరపు కనకారావు, గొర్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ నుంచి వైసీపీలోకి వలసలు

విశాలంధ్ర - అచ్యుతాపురం: మండలంలో పూడిమడక గ్రామం కడపాలెం నుండి టీడీపి కార్యకర్తలు వైసిపిలోకి చేరారు. ఆదివారం ఎలమంచిలి నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి యు.వి.రమణమూర్తి రాజు (కన్నబాబు), మాజీ డిసిసిబి చైర్మన్ యు.సుకుమార్ వర్మ (తేజ) సమక్షంలో మైలపల్లి పోలయ్య కుటుంబం రాజులు, పెద్ద ఎర్రయ్య, పోలయ్య, అప్పారావు, చిన్న ఎర్రయ్య, ముత్యాలు, రాజుబాబు, ప్రవీణ్, మల్లికార్జునరావు తదితరులు టీడీపిని వీడి వైసిపిలో చేరారు. వీరందరికీ కన్నబాబు రాజు పార్టీ కండువాలు వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్నికలలో అలజడులు సృష్టిస్తే చర్యలు

విశాలాంధ్ర - నర్సీపట్నం: ఎన్నికలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు ప్రణాళికలో భాగంగా పట్టణ పోలీసులు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నారు. దీనిలో భాగంగా ఆదివారం నర్సీపట్నం టౌన్ సిఐ క్రాంతి కుమార్ నర్సీపట్నం పరిధిలో ఉన్నటువంటి రౌడీషీటర్లును పిలిపించి వారు ఎన్నికల సమయంలో ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలలో పాల్గొన్నా వారిపైన కఠిన చర్యలు తీసుకొని పీడీ యాక్ట్ నమోదు చేయడం జరుగుతుందని తెలియజేశారు. నర్సీపట్నంలో జరిగే మరిడిమాంబ పండగ సమయంలో ఎక్కడైనా ఎవ రితో అయినా గొడవలు పడినట్లయితే కఠిన చర్యలు తీసుకోబడ తాయని కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టౌన్ ఎస్ఐలు సుధాకర్, ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.

## బుచ్చయ్యపేటలో వైసీపీకి ఎదురు దెబ్బలు

విశాలాంధ్ర - బుచ్చయ్యపేట: మండలంలో సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న కొద్ది వైసీపీకి రాజీనామాల పర్వానికి ఇప్పట్లో బ్రేకులు పడేటట్టు లేదు. వివరాలు ప్రకారం అనకాపల్లి జిల్లా చోడవరం నియోజకవర్గం బుచ్చయ్యపేట మండలం టిడిపికి కంచుకోటగా ఉన్న పెదపూడి గ్రామపంచాయతీలో గత రెండు దఫాలుగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలుపులో కీలకంగా వ్యవహరించిన వారిలో కొందరు 24న జనసేనలో పార్టీలో చేరుతున్నట్టు వైసీపీ మండల మాజీ ప్రధాన కార్యదర్శి దుర్గవరపు రవి తెలిపారు. ఈ సందర్భంగా విశాఖ డెయిరీ డైరెక్టర్ గేదల సత్యనారాయణను మర్యాదపూర్వకంగా కలిసి తమ గ్రామంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ఊసరవెల్లి రాజకీయాల పట్ల విసిగి చెంది తన తోటి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వార్డు మెంబర్లుతో కలిసి పార్టీని వీడుతున్నట్టు ప్రకటించారు. రాబోయే ఎన్నికలలో కూటమి అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే కేఎస్‌ఎన్‌ఎస్ రాజు గెలుపు కొరకు జనసేన పార్టీ ఇన్‌చార్జ్ పీవీఎస్ఎన్ రాజుతో గతంలో ఉన్న అనుబంధంతో ఎమ్మెల్యే అభ్యర్థిగా రాజుకు అఖండ మెజారిటీ తీసుకొస్తామని అన్నారు. గత మూడు నెలలుగా ధర్మశ్రీ వద్దు ఎమ్మెల్యే ఓటమి లక్ష్యంగా రాజకీయాలు నడిపి తమ ఊరికి ఎలా వస్తావో చూస్తానని బహిరంగంగా బెదిరింపులు వ్యక్తపరిచిన నేతలు తరువాత పలు రకాల తాయలాలకు లొంగి ఈరోజు మళ్ళీ ధర్మశ్రీ ముద్దు అని చెప్పుకుని రాజకీయంలోని విలువలకు తిలోధకాలు ఇచ్చి గ్రామ వైసీపీ పార్టీలోని సీనియర్లకు గాని కార్యకర్తలకు ఎటువంటి గౌరవం ఇవ్వకుండా నియంత పాలనతో పార్టీని విచ్ఛిన్నం చేసి పెదపూడి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ క్యాడర్ ఆత్మాభిమానాన్ని తాకట్టు పెట్టారని అన్నారు.

అటువంటి వారికి భవిష్యత్తులో తప్పకుండా గుణపాఠం చెపుతామని ఇటువంటి ఊసరవెల్లి రాజకీయాలు చూస్తూ ఉండలేక కుట్ర రాజకీయాల నడుమ ఇమడలేక తామంతా పార్టీని వీడి వెళ్ళవలసి వస్తుందని అన్నారు. అనంతరం డెయిరీ డైరెక్టర్ సత్యనారా యణ మాట్లా డుతూ ప్రలోభాలకు లొంగకుండా విలువలు విశ్వసనీయతకు పెద్దపీట వేసి ఆత్మాభిమానానికి గౌరవం ఇచ్చి రాజకీయాలు చేస్తున్న వార్డు మెంబర్లను అభినందించి శాలువాతో సత్కరించి తనపై అభిమానంతో వచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పలువురు నేతలు పాల్గొన్నారు.

## కత్తితో గొంతు కోసుకొని లెక్చరర్ ఆత్మహత్య

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: కత్తితో గొంతు కోసుకుని మహిళ లెక్చరర్ ఆత్మహత్య చేసుకున్న సంఘటన అనకాపల్లి మండలం కొత్తూరు పంచాయతీ ముత్రాసు కాలనీలో చోటుచేసుకుంది. సంఘటనకు సంబంధించి పట్టణ సీఐ జీ.శంకర్రావు తెలిపిన వివరాలు.... విజయనగరం జిల్లా తాడిపత్రి ఏపీఆర్జేసీలో లెక్చరర్గాపనిచేస్తున్న ఉమాదేవి (32) శనివారం రాత్రి నివాస గృహంలో కత్తితో గొంతు కోసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. కాగా ఈమె నాలుగు ఏళ్ళ క్రితం భర్తతో గొడవపడి అనకాపల్లిలో నివాసం ఉంటుంది. కుమార్తె మృతికి తన భర్తే కారణమంటూ తండ్రి నూకరాజు పట్టణ పోలీసులతో ఫిర్యాదు చేశారని అన్నారు. ఈ మేరకు కేసు నమోదుచేస్తున్నామని తెలిపారు. మృతదేహాన్ని ఎన్టీఆర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహించారు. ఇందులో ఉండగా ఉమాదేవికి రెండు సంవత్సరాల క్రితం ఉండాలి వీధి చెందిన వ్యక్తితో వివాహం అయింది. పెళ్లయిన ఆరు నెలలకే మనస్పర్థలు కారణంగా ఇద్దరు విడిపోయారు. ఉమాదేవి ముత్రాస్ కాలనీలో తల్లి తండ్రి సోదరుడితో కలిసి ఉంటున్నారు. శనివారం ఉదయం తండ్రి తన వ్యాపార నిమిత్తము బయటికి వెళ్ళగా, తల్లి అనారోగ్యంతో ఆసుపత్రిలో ఉన్నారు, సోదరులు కూడా పని నిమిత్తం బయటికి వెళ్లారు. బయటికి వెళ్లిన తండ్రి రాత్రి పది గంటల సమయంలో ఇంటికి వచ్చి తలుపులు తీయమని అరిచినప్పటికీ ఎంతసేపటికి తలుపులు తీయకపోవడంతో అనుమానం వచ్చి కిటికీలోని చూడగా రక్తపు మడుగుల్లో ఉమాదేవి ఉండటానికి గమనించి వెనుక తలుపు నుంచి లోపల ప్రవేశించి చూడగా అప్పటికే మృతి చెంది ఉండటంతో పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు శంకర్రావు తెలిపారు.

## అనుమతుల్లేని ప్రచార వాహనాలు

### హోరెత్తిస్తున్న డి.జె.సౌండ్స్
### - నామినేషన్లకు ముందుగానే కోట్లాది రూపాయలు ఖర్చులు చేస్తున్న రాజకీయ నేతలు
### - పట్టించుకునే నాధుడే కరువయ్యారు

విశాలాంధ్ర - చోడవరం: రానున్న సార్వత్రిక ఎన్నికల నామినేషన్లకు ముందుగానే అధికార, ప్రతిపక్ష కూటమి నేతలు కోట్లాది రూపాయలు ఖర్చులు చేస్తున్నారు. అధికారికంగా అను మతుల్లేని ప్రచార వాహనాలు, డి.జె.సౌండ్ సిస్టమ్‌తో చోడవరం, చుట్టుపక్కల గ్రామాల్లో హోరెత్తిస్తున్నారు. నామినేషన్లకు ముందుగానే రోజుకు మూడు పూటలా భోజనం, మద్యంతో పాటు రూ.500లు నుండి రూ.1000లు వరకు ఇచ్చి, అమాయక వెర్రి గొర్రెల్లా చుట్టూ తిప్పుకుంటున్నారని ప్రజా సంఘాలు ఆరోపిస్తున్నాయి. నామినేషన్లకు ముందుగానే లెక్కల్లో చూపని సొమ్మును ఎడాపెడా ఖర్చులు చేస్తూ, ఉత్తుత్తి హామీలతో ఓటర్లను ప్రభావితం చేస్తున్నారు. ఎన్నికల అధికారుల నుండి ఎటువంటి అనుమతుల్లేని వాహనాలతో, భయంకరమైన డి.జె. సౌండ్స్‌తో వాయు, శబ్ద కాలుష్యం చేస్తూ ఇష్టానుసారం వ్యవహరిస్తున్నారన్నారు. అడపా దడపా ఫ్లాగ్ మార్చ్, శిక్షణా సమావేశాలకే పరిమితమవుతున్న అధికారుల తీరు పలు అనుమానాలకు తావిస్తోంది. ప్రభుత్వ అధికారులు రా(చ)జకీయ నేతలతో కుమ్మక్కు అయ్యారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీనిపై తక్షణమే ఉన్నతాధికారులు తగిన చర్యలు తీసుకుని, రానున్న సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా, స్వచ్ఛంగా జరిగేట్లు చూడాలని ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

## 4 మద్యం సీసాలు స్వాధీనం

విశాలాంధ్ర - పరవాడ: అక్రమంగా మద్యం కలిగి ఉన్న ఓ వ్యక్తిపై పరవాడ పోలీసులు ఆదివారం కేసు నమోదు చేశారు. సీఐ ఎస్.బాల సూర్యారావు తెలిపిన వివరాల ప్రకారం.. పరవాడ మండలం తానం గ్రామానికి అల్లు రామారావు ప్రభుత్వ మద్యం దుకాణాల వద్ద మద్యం కొనుగోలు చేసి అమ్ముకునేందుకు తీసుకెళ్తుండగా ఏఎస్ఐ బి.వై నాయుడు తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో రామారావు వద్ద రూ.2550 విలువ చేసే 4 (750 ఎం.ఎల్) మద్యం సీసాలు పట్టుబడ్డాయి. ఆ మద్యం సీసాలను స్వాధీనం చేసుకుని ఇద్దరిపై కేసు నమోదు చేపినట్లు సీఐ తెలిపారు.

## చీపురుపల్లిలో కిమిడి కళా వెంకటరావు డోర్ టు డోర్ ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర-చీపురుపల్లి : ఎలక్షన్ క్యాంపెనింగ్ లో భాగంగా తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు డోర్ టు డోర్ సూపర్ సిక్స్ పథకాలు వివరిస్తూ ఎన్డీఏ కూటమి అభ్యర్థి కిమిడి కళా వెంకట్రావు ఎంపీ అభ్యర్థి కలిసెట్టి అప్పలనాయుడు లను తమ అమూల్యమైన ఓటు ముద్రను సైకిల్ గుర్తుపై వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టౌన్ పార్టీ ప్రెసిడెంట్ గావిడి నాగరాజు మాజీ టౌన్ పార్టీ ప్రెసిడెంట్ రౌతు నారాయణరావు, మీసాల శ్రీను , కార్ల ప్రసాద్ , లంక లక్ష్మి నాయుడు ,లంక చెన్నారావు, పెనుమత్స హేమ కుమార్, సారంగపాటి వెంకటరమణ, ఇల్లాపు అదిబాబు, సేనపతి శంకర్, సేనపతి శ్రీను, పతివాడ రాము, గవిడి సుబ్రహ్మణ్యం, బుంగ మహేష్, సెడగమ్ రామచంద్ర రావు, పాల్గొనడం జరిగింది.

# కష్టించి పనిచేసేవారికే సరైన గుర్తింపు...

### ఎంపీ అభ్యర్థి సిఎం రమేష్

**విశాలాంధ్ర బ్యూరో-అనకాపల్లి:** ఎక్కడైనా సరే అంకితభావంతో కష్టించి పనిచేసినవారికే సరైన గుర్తింపు లభిస్తుందని అనకాపల్లి పార్లమెంట్ ఉమ్మడి బిజెపి అభ్యర్థి సిఎం రమేష్ అన్నారు.అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ నూతన అధ్యక్షులుగా నియమితులైన తాతయ్యబాబు ఏర్పాటు చేసిన టీడీపీ కార్యకర్తల సమావేశానికి సిఎం రమేష్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. అనకాపల్లి తెలుగుదేశం పార్టీ నూతన అధ్యక్షులుగా నియమితులైన తాతయ్యబాబుకు శుభాకాంక్షలు తెలిపారు. పార్టీలలో పనిచేసుకుంటూ వెళితే పదవులు వాటంతట అవే వరిస్తాయని, దానికి తాతయ్యబాబు లాంటి సీనియర్ నాయకులే ఉదాహరణగా అభివర్ణించారు.కూటమి నాయకులు,కార్యకర్తలు సమన్వయంతో పని చేయాలని పిలుపునిచ్చారు.భవిష్యత్ లో కష్టించి పని చేసిన ప్రతి నాయకునికి తగిన గుర్తింపు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పప్పల చలపతిరావు,మాజీ ఎమ్మెల్యే పీలా గోవిందు సత్యనారాయణ,మాజీ ఎమ్మెల్యే రామునాయుడు, మాజీ ఎమ్మెల్సీ నాగ జగదీష్, దాడిరత్నాకర్, దేవుడుబాబు,ప్రగడ నాగేశ్వరావు,పీవీజీ కుమారు,జోగినాయుడు తదితరులు పాల్గొన్నారు.

బినూకాంబికా అమ్మవారికి సిఎం రమేష్ సోదరుల ప్రత్యేక పూజలు

అనకాపల్లి పట్టణం తాకశి వీధిలో ఉన్న నూకాంబికా అమ్మవారి గుడిలో జరుగుతున్న ప్రత్యేక పూజల్లో ఆదివారం అనకాపల్లి పార్లమెంట్ ఉమ్మడి కూటమి భాజపా అభ్యర్థి సిఎం రమేష్ , ఆయన సోదరుడు సిఎం రాజేష్ లు పాల్గొన్నారు.తాకశి రాజేష్ ఆధ్వర్యంలో మేళతాళాలతో ముందుగా వీరికి సాదర ఆహ్వానం పలికారు.స్థానిక నాయకులుతో కలిసి అమ్మవారి దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అర్చకులు వేద ఆశీర్వచనం అందించి, తీర్థప్రసాదాలను, అమ్మవారి చిత్రపటాలను జ్ఞాపికగా అందజేశారు.అనంతరం తాకశి సోదరులు వారి స్వగృహంలో ఏర్పాటు చేసిన అల్పాహార విందులో సిఎం రమేష్ సోదరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సీ.ఎం రమేష్ తనయుడు రిత్విక్ ,ఉమ్మడి జిల్లా నాయకులు వరుచూరి భాస్కర్ రావు, గెద్దం బుజ్జి , తాకశి కన్నా , స్థానిక నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్య లో పాల్గొన్నారు.

### బిసిఎం రమేష్ కు పద్మశాలీల సంఘం మద్దతు

అనకాపల్లి లో బీజేపీ,టీడీపీ,జనసేన ఆధ్వర్యంలో జరిగిన పద్మశాలీ ,దేవాంగ చేనేత సమాజ ఆత్మీయ సర్వ సభ్య సమావేశానికి ముఖ్య అతిథులుగా టీడీపీ,జనసేన బలపరిచిన అనకాపల్లి పార్లమెంట్ ఉమ్మడి బీజేపీ ఉమ్మడి ఎంపి అభ్యర్థి సిఎం రమేష్ ,అనకాపల్లి శాసనసభ ఉమ్మడి జనసేనా అభ్యర్థి కొణతాల రామకృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా సి ఎం రమేష్ మాట్లాడుతూ. రానున్న లోకసభ, శాసనసభ స్థానాలలో ఉమ్మడి కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో పద్మశాలీలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తానన్నారు. పోలవరం,రాజధాని నిర్మాణం,విశాఖ ఉక్కు కర్మాగారం ఎదుర్కొంటున్న సమస్యలు,రైల్వేజోన్ వంటి సమస్యలు పరిష్కారానికి కూటమి అభ్యర్థుల గెలుపు ముఖ్యమన్నారు. కొణతాల రామకృష్ణ మాట్లాడుతూ. కేంద్రంలో మోదీ ప్రభుత్వం మరల అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అనకాపల్లి ఎం పి అభ్యర్థిగా సిఎం రమేష్ కు కమలం గుర్తుపై ఓటు వేయడం ద్వారాను,అసెంబ్లీ అభ్యర్థి అయిన తనను గ్లాసు గుర్తు పై ఓటు వేసి అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని కోరారు. అలాగే ఉత్తరాంధ్రాకు ఆయువు పట్టు అయిన సుజల స్రవంతి ని నిర్మించు కోవలసిన అవసరం ఉందన్నారు. తూర్పు గోదావరి,పశ్చిమ గోదావరి వలే

,ఉత్తరాంధ్ర కూడా ఉండాలంటే సుజల స్రవంతి తప్పనిసరి అని అన్నారు. కేంద్రంలో సీఎం రమేష్ కున్న పరపతితో ఇవన్నీ ఖచ్చితంగా సాధించుకోగలమన్న నమ్మకం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద్ సత్యనారాయణ, దాడి రత్నాకర్ పాల్గొనగా, సభాధ్యక్షులుగా పొనగంటి అప్పారావు, పప్పురాజారావు, రామకృష్ణ, గోపాలరావు, ముప్పన లింగేశ్వరరావు, దొడ్డి ఈశ్వరరావు ,తిప్పాన అప్పారావు, సూర్యనారాయణ,వెంకటలక్ష్మి,కోడి అప్పారావు,ఆంధ్ర ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

# యువతకు ఉపాధి అవకాశాలు కలగాలంటే కూటమి ప్రభుత్వం ఏర్పడాలి

### కొణతాల రామకృష్ణ

**విశాలాంధ్ర-కశింకోట:** అనకాపల్లి జిల్లా కశింకోట మండలంలో బయ్యవరం , విస్సన్నపేట గ్రామాల్లో జరిగిన మహాత్మ గాంధీ నేషనల్ రూరల్ ఎంప్లాయిమెంట్ గ్యారంటీ స్కీం సభ్యులతో జరిగిన సమావేశంలో కూటమి అభ్యర్థి కొణతాల రామకృష్ణ తో పాటుగా ఎంపీ అభ్యర్థి సీఎం.రమేష్ తనయుడు రుత్విక్, మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ, బిజెపి నాయకులు పొన్నగంటి అప్పారావు పాల్గొన్నారు. మండల స్థాయి నాయకులు పలువురు ప్రజలు ఆయా గ్రామాల్లో ఉన్నటువంటి సమస్యలపై మాట్లాడుతూ మీలాంటి నాయకులను మేము ఎప్పటికీ వదులుకోమని మీరు రాజకీయాల్లో ఉన్నా లేకపోయినా మా నాయకుడు మీరేనని రైతులు , కార్మికులు కోసం ఎన్నో పోరాటాలు ఉద్యమాలు చేసిన నాయకుడు ఎవరైనా ఉన్నారు అంటే అది మీరేనని అన్నారు.ఈ సందర్భంగా కొణతాల రామకృష్ణ మాట్లాడుతూ మీ ప్రాంతంలో యువతకు నిరుద్యోగం ఎక్కువగా ఉన్నందున 40-50 సంవత్సరాలు పైబడిన తల్లిదండ్రులుగా మీరందరూ కూలి పనులకు వెళ్లడం చాలా బాధాకరమని మీకు మీ పిల్లలు భవిష్యత్తు బాగుండాలంటే మన ప్రాంతంలో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కలగాలంటే ఖచ్చితంగా కూటమి ప్రభుత్వం ఏర్పడాలని కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మీకు

వస్తున్నటువంటి వృద్ధాప్య పెన్షన్ 50 ఏళ్లకు నుంచి నెలకు 4000 రూపాయలు చొప్పున ఇవ్వడం జరుగు తుందని మీరు వెళ్తున్న ఉపాధి హామీ పథకంలో ఏదైతే 300 రూపాయలు ఇస్తున్నారో దానిని 400గా ఇస్తామని అలాగే మీ పిల్లలకు ఇద్దరున్నా ముగ్గురు ఉన్నా ప్రతి ఒక్కరికి ఫీజు రీయింబర్స్మెంట్ ఇస్తామని మహిళలకు సంవత్సరానికి నాలుగు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తామని రైతులకు వ్యవసాయ పెట్టుబడుల నిమిత్తం సంవత్సరానికి 20 వేల రూపాయలు ఐదు సంవత్సరాలకి లక్ష రూపాయలు అందివ్వడం జరుగుతుందని ఇలా ఎన్నో పథకాలను రూపొందించిన చంద్రబాబునాయుడు పవన్ కళ్యాణ్ నరేంద్ర మోదీ కూటమిగా ఏర్పడటం మనకు ఎంతో శుభ పరిణామమని ఈ ముగ్గురు త్రిమూర్తులు దగ్గర ఏ శక్తులు పనిచేయవని వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దించడం చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావటం కచ్చితంగా జరుగుతుందని అన్నారు. భూ సర్వే పేరుతో మన భూమి యొక్క పాస్ పుస్తకాల మీద మన భూమి సరిహద్దు రాళ్ల మీద ముఖ్యమంత్రి జగన్ తన ఫోటో వేయించుకోవటం ఏమిటని ఇది జగనన్న భూ రక్ష కాదని జగనన్న భూ భక్ష అని ఎద్దేవా చేశారు. ఇటువంటి దుర్మార్గపు పాలనను అంతమొందించాలని మళ్లీ చంద్రబాబు నాయుడిని ముఖ్యమంత్రిని చేస్తే మన రాష్ట్రం మన ప్రాంతం అభివృద్ధి పథంలో ముందుకు వెళ్లవచ్చునని తెలిపారు. కనుక మీ ఎమ్మెల్యే అభ్యర్థిగా నాకు గాజు గ్లాస్ గుర్తుపై ఓటు వేయాలని ఎంపీ అభ్యర్థిగా సీఎం.రమేష్ కి కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు.ఈ కార్యక్రమాల్లో తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## తమ పూర్తి మద్దతు అవంతికి...

**విశాలాంధ్ర- కొమ్మది :** 7వ వార్డు అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నగరాల కార్పొరేషన్ చైర్మన్ పోతిన శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వైసీపీలో చేరిన యువత జగనన్న ఆశయాల మేరకు కులమతాలకు పార్టీలకతీతంగా భీమిలి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన అవంతి ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా యువత వైసిపి కండువాలు కప్పుకుని అవంతికి మద్దతు పలికారు. అవంతి చేసిన అభివృద్ధి చూసి స్వతంత్ర నగర్ యువత స్వచ్ఛందంగా మద్దతు పలకడం వైసిపిపై ఉన్న అభిమానానికి నిదర్శనం. నిస్వార్థపరుడు, అందరికీ అందుబాటులో ఉన్న నాయకుడు భీమిలి నియోజకవర్గం వైసీపీ అభ్యర్థి అవంతి శ్రీనివాస్ పట్ల అభిమానంతో పార్టీలో చేరినట్లు యువత ప్రకటించారు.ఈ ఎన్నికల్లో తమ పూర్తి మద్దతు అవంతి కి ఇచ్చి తమ సాయిశక్తుల కృషి చేసి మరల భీమిలి ఎమ్మెల్యేగా గెలిపిస్తామని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు, సచివాలయం కన్వీనర్లు గృహసారథులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారులి

# అనకాపల్లి ఎంపీ అభ్యర్థి కి మెగాస్టార్ మద్దతు

**విశాలాంధ్ర బ్యూరో-అనకాపల్లి :** స్నేహితుడు సీ.ఎం రమేష్, శిష్యుడు పంచకర్ల రమేష్ గెలుపు కొరకు హైదరాబాద్ లో తమ నివాసంలో వీడియో ద్వారా అభిప్రాయన్నీ చిరంజీవి వెల్లడించారు. పవన్ కళ్యాణ్, చంద్రబాబు, భాజపా నాయకులు కూటమి కలయిక సంతోషం శుభపరిణామం అని అన్నారు.చిరకాల మిత్రుడు అయిన సీ.ఎం రమేష్ ని అనకాపల్లి లో గెలిపించాలి అంటూ చిరంజీవి ఆ వీడియోలో అభ్యర్థించారు. నా ఆశీస్సులు తో రాజకీయాల్లో అరంగ్రేటం చేసిన పంచకర్లను సైతం గెలిపించుకోవాలి అని,నాకు కావాల్సిన ఇద్దరు రమేష్ లు మన అనకాపల్లి పార్లమెంట్ నుండి ఒకరు ఎమ్మెల్యే స్థానం నుంచి ఒకరు పోటీ చేయడం మరింత ఆనందం కల్గిస్తుంది.సమర్థవంతమైన నాయకులు పోటీ చేయడం శుభపరిణామం, విజయవకాశాలు సుస్పష్టం గా ఉన్నాయన్నారు. సీ.ఎం రమేష్ పలుకుబడి గురించి నాకు బాగా తెలుసు కేంద్రం లో సీ.ఎం రమేష్ కి ఉన్న పరిచయాలు, సత్సంబంధాలు వలన మన అనకాపల్లి అభివృద్ధికి ఎంతగానో బహుమతి పడతాయి అన్నారు. అనకాపల్లి పార్లమెంట్ లో ఉన్న ఏడు నియోజకవర్గల్లో ఉన్న కూటమి అభ్యర్థులు అందరికి ప్రజలు ఆశీస్సులు ఎల్లప్పుడు ఉంటాయి. నిరంతరం అభివృద్ధి చేసే తపన ఉన్న సమర్థవంతమైన నాయకులను మాత్రమే ప్రజలు ఎన్నుకుంటారన్నారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథంలో ముందుకు వెళ్ళాలి అనేదే నాకు చాలా పెద్ద కోరిక. అభివృద్ధి చేసే నాయకులు పక్షాన మాత్రమే ప్రజలు ఎల్లప్పుడూ ఉంటారు అంటువంటి వారి గెలుపు కొరకై అందరు ముక్తాకంతం తో నదుం భీగించాల్సిన సమయం ఆసన్నమైందంటూ పిలిపునిచ్చారు.తప్పకుండా సీ.ఎం రమేష్ గెలుస్తారని ప్రజలు గెలిపించు కుంటారని తమ బలమైన విశ్వాసన్నీ చిరంజీవి వ్యక్తం చేశారు.

# బీసీవై పార్టీ ఎంపీ అభ్యర్థి ప్రచారం

**విశాలాంధ్ర-మాడుగుల:** బీసీవై పార్టీ అనకాపల్లి ఎంపీ అభ్యర్థి నమ్మి అప్పలరాజు యాదవ్ ఆదివారం మాడుగుల మండలంలో వీరనారాయణ, జాలంపల్లి, సురవరం, సాగరం, పోతనపూడి అగ్రహారం, రాజుల కృష్ణాపురం గ్రామాల్లో తిరుగుతూ తన పార్టీ మ్యానిఫెస్టోలోని పథకాలను జనంలోకి తీసుకెళ్తూ అలాగే గ్రామాల్లో బీసీ సంఘం నాయకుల్ని కలవడం జరిగింది. మా పార్టీకి నాకు ఒక్క అవకాశం ఇస్తే అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపిస్తామని చెప్పడం జరిగింది. అలాగే బీసీవై పార్టీ రైతుల కోసం ప్రత్యేక చట్టం తీసుకొస్తామని కౌలు రైతులను ఆదుకుంటామని, విద్య వైద్యం అందరికీ అందుబాటులో ఉంచడమే మా ప్రభుత్వ లక్ష్యమని, విద్యార్థులకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం రాష్ట్రంలో ఎక్కడి నుండి ఎక్కడికైనా ఉచితంగా వెళ్లవచ్చునని, విశ్వవిద్యాలయాలను ఏర్పాటు చేస్తామని తెలియజేయడం జరిగింది ప్రతి ఒక్కరూ చెరుకు రైతు గుర్తుకే ఓటు వేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో భారత చైతన్య యువజన పార్టీ జిల్లా సమన్వయ సారధి కోన నాగేశ్వరరావు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# పగలు జగనన్న లేఅవుట్‌లకేనట గ్రావెల్

**- రాత్రి వేళ మాత్రం అక్రమంగా తరలిపోతోందట!**

**- పెదముషిడివాడలో అక్రమ గ్రావెల్ తవ్వకాలపై జిల్లా కలెక్టరుకిచ్చిన నివేదికలో వెల్లడించిన మైన్స్ అధికారి**

**విశాలాంధ్ర-పరవాడ;** పగలంతా జగనన్న లేఔట్‌లోని బేస్మెంట్‌ల ఫిల్లింగ్‌కే గ్రావెల్ వెళ్తోంది. రాత్రి వేళ మాత్రం బయటకు అక్రమంగా తరలి వెళ్తోంది. ఇదీ పరవాడ మండలం పెదముషిదివాడలోని అక్రమ గ్రావెల్ తవ్వకాలపై జిల్లా గనులు, భూగర్భ శాఖాధికారి టి.సుబ్బారాయుడు జిల్లా కలెక్టర్లుకు ఇచ్చిన నివేదికలో వెల్లడింవచారు. వివరాల్లోకి వెళ్తే..పెద మషిడివాడలో జరుగుతున్న అక్రమ గ్రావెల్ తవ్వకాలపై ఇటీవల ' గ్రావెల్ దోపిడీకి అడ్డు అదుపు లేదు..?', 'యదేచ్ఛగా గ్రావెల్ తవ్వకాలు' పేరుతో విశాలాంధ్ర దినపత్రికలో కథనం వెలువడింది. ఈ కథనానికి స్పందించిన జిల్లా కలెక్టర్ దానిపై భూగర్భ గనుల శాఖ అధికారిని వివరణ కోరారు. దీంతో ఆయన ఓ నివేదికను రూపొందించి ఇటీవల కలెక్టర్‌కి అందజేశారు. విశాలాంధ్రలో వచ్చిన కథనం మేరకు విచారణ చేపట్టగా సర్వేనెంబర్ 367లో పగలు జగనన్న లేఔట్ల బేస్‌మెంట్‌ల ఫిల్లింగ్ కోసమే మట్టి తవ్వకాలు జరుగుతున్నాయని, రాత్రి సమయాల్లో మాత్రం అక్రమంగా బయటికి తరలించి అక్రమార్కులు అమ్ముకుంటున్నట్లు స్థానికులు చెప్పారని నివేదికలో ఆయన వెల్లడించారు. అలాగే పెదముషిడివాడ రెవెన్యూ అధికారైన డిప్యూటీ తహశీల్దార్‌ను కూడా ఫోన్ ద్వారా విచారణ జరిపామని, ఆగ్రామానికి వీఆర్వో లేకపోవడం, రెవెన్యూ ఇన్స్పెక్టర్ సెలవుల్లో ఉండటం వలన సిబ్బంది కొరతతో అక్రమ గ్రావెల్ తరలింపుకు అడ్డుకట్ట వేయలేక పోతున్నట్లు తెలిపారని చెప్పుకొచ్చారు. గతంలో ఆర్డీవో, పోలీస్ శాఖాధికారులతో మట్టి తవ్వకాలను అడ్డుకోగలిగామని, ఈ నేపధ్యంతో తనిఖీలు నిర్వహించి మండల పరిధిలో సుమారు రూ.1.53లక్షలను చలానా రూపంలో ఫైన్ కట్టించామని పేర్కొన్నారు. పోలీస్ అధికారులు కూడా అక్రమ గ్రావెల్ తవ్వకాలపై కేసులు నమోదు చేసున్నారని పేర్కొంటూ ఆ వివరాలను నివేధికలో పొందు పరిచారు. రెవెన్యూ అధికారులు మాత్రం తగిన సిబ్బంది అందుబాటులో లేకపోవడంతో పాటు అధనపు విధుల కారణంగా అక్రమ గ్రావెల్ మట్టి తవ్వకాలను నివారించలేకపోతున్నామని ఆవేధన వ్యక్తపరిచారని తెలిపారు. అలాగే మట్టి తవ్వకాలను అడ్డుకున్న వారిపై దాడులకు పాల్పడుతున్నారన్న ఆరోపణలపైనా ఆర్‌డీవో, పోలీస్ శాఖాధికారులతో సమావేశం జరిపి ప్రత్యేక చర్యలు చేపట్టనున్నట్లు డిప్యూటీ తహశీల్దారు చెప్పారన్నారు. ముఖ్యంగా జిల్లాలో ఎటువంటి అక్రమ గ్రావెల్ మట్టి తవ్వకాలు, రవాణా జరగకుండా తమ కార్యాలయ సిబ్బంది, జిల్లా విజిలెన్సు స్క్వాడ్, ఇతర శాఖల (రెవిన్యూ, పోలీసు) అధికారులతో నిత్యం పర్యవేక్షిస్తున్నామని కలెక్టర్‌కు ఇచ్చిన నివేధికలో పేర్కొన్నారు.

అయితే ఇది పూర్తిగా తప్పుడు నివేధికగా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. పగలు బయటకు వెళ్లలేదని మైన్ అధికారులు చెప్పడం పూర్తిగా అవాస్తవమని స్థానికులు చెబుతున్నారు.పెదముషిడివాడలో నిత్యం జరుగుతున్న అక్రమ గ్రావెల్ తవ్వకాలపై గనులు, భూగర్భ శాఖాధికారులు సరైన సమయంలో స్పందించడం లేదని ఆరోపణలు చేస్తున్నారు. ఫోన్‌లు చేసినా ఎలక్షన్ విధుల్లో ఉన్నామని, సిబ్బంది ఎవరూ లేరని వారి నుంచి సమాధానం వస్తోందని చెబుతున్నారు. ఆ సమయంలో పోలీసులు కూడా సరిగ్గా స్పందించడం లేదని, 112కి దయల్ చేసినప్పటికీ ఉపయోగడం లేకపోతోందని ఆరోపిస్తున్నారు. ప్రస్తుతం రెవెన్యూ సిబ్బంది కొరత ఉండటం వాస్తవమే అయినప్పటికీ మిగతా అధికారులు మాత్రం అటుతొంగి చూడ్డం లేదన్న విమర్శలు కూడా బలంగానే వినిపిస్తున్నాయి.కాగా జిల్లా అధికారులు స్పందిస్తారో లేదో చూడాలి.

# ద్వారకనగర్‌లో ధర్మశ్రీ కి బ్రహ్మరథం

### మంగళహారతులు పట్టిన మహిళలు

**విశాలాంధ్ర-చోడవరం:** ఎన్నికల ప్రచార కార్యక్రమాలలో భాగంగా ఆదివారం స్థానిక తాజా మాజీ ఎమ్మెల్యే చోడవరం వైసీపీ అభ్యర్థి కరణం ధర్మశ్రీ ఆదివారం సాయంత్రం చోడవరం పట్టణ పరిధిలో గల ద్వారకా నగర్ లో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ద్వారకానగర్ ప్రజలు ఎమ్మెల్యేకు బ్రహ్మరథం పట్టి మంగళహారతులతో స్వాగతం పలికారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ చోడవరంలో మరో అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా చోడవరం అభివృద్ధికి చేసిన కృషిని వివరిస్తూ రానున్న రోజుల్లో మరో అవకాశం ఇవ్వడం ద్వారా మరింత అభివృద్ధి చేసేందుకు వీలుకుదురుతుందని చెప్పారు. ఈ చోడవరం స్మార్ట్ సిటీగా తయారు చేసేందుకు ప్రణాళికలు ఇప్పటికే రూపొందించమని ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నాయకత్వాన్ని బలపరుస్తూ చోడవరంలో తనను ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. సందర్భంగా భవన నిర్మాణ కార్మికులకు కూడా ఆయన మాట్లాడుతూ మీ అందరి సహకారం అందించాలని ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యే ఎంపీ అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. త్వరలో ప్రజలకు

అనుకూలంగా ఉండే మంచి మేనిఫెస్టో ముఖ్యమంత్రి విడుదల చేయనున్నారని దాని ద్వారా మరిన్ని సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చెప్పారు. మహిళల లు, రైతులు బడుగు బలహీన వర్గాలు అభ్యున్నతికి ఎన్నికల మేనిఫెస్టో లో పొందుపరిచారన్నారు. కాబట్టి మరో అవకాశాన్ని ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# మరో అవకాశం కల్పించండి చోడవరాన్ని స్మార్ట్ సిటీగా తయారు చేస్తా...

### వర్తక సంఘ సమావేశంలో ఎమ్మెల్యే ధర్మశ్రీ

**విశాలాంధ్ర-చోడవరం:** చోడవరం ఎమ్మెల్యే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కరణం ధర్మశ్రీ ఆదివారం చోడవరం వర్తక సంఘ సభ్యులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చోడవరానికి చేసిన అభివృద్ధిని ఆయన వర్తకులకు వివరించారు. ప్రతిపక్షాలు కుట్రలు పన్నిన, కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వహించిన తన సొంత డబ్బు వెచ్చించి మెయిన్ రోడ్డు నిర్మాణం చేపట్టడం జరిగిందని చెప్పారు. అలాగే విద్య వైద్య పరంగా చోడవరం అభివృద్ధి చేయడం జరిగిందని వివరించారు. రానున్న రోజుల్లో కూడా మరొక అవకాశం ఇవ్వాలని తద్వారా ఈ చోడవరం స్మార్ట్ సిటీగా తయారుచేసి ఆదర్శవంతమైన ప్రాంతంగా తీర్చిదిద్దుతానని స్పష్టం చేశారు. వర్తకులకు నేనెప్పుడూ మిత్రుడైనని, ఈనాడు వారికి వ్యతిరేకంగా నడుచుకోలేదని, అందరూ నా సన్ని హితులేనని అన్నారు. ఈ నేపథ్యంలో తనకు మరో అవకాశం ఇవ్వాలని కోరారు. రాష్ట్రంలో రానున్నది

మరల వైసీపీ ప్రభుత్వమేనని జగన్ మరల ముఖ్యమంత్రి అవుతారని కాబట్టి చోడవరానికి మంచి ప్రాధాన్యత ఉంటుందని ప్రతి ఒక్కరు సహకరించి ఫ్యాన్ గుర్తుకే ఓటు వేయాలని మీలో ఒక వ్యక్తిగా చేయూత అందించి సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో వర్తక సంఘ ప్రతినిధులు కూడా పాల్గొని మాట్లాడుతూ ధర్మశ్రీ విజయానికి తప్పకుండా చేయూత అందిస్తామని చెబుతూ సంఘీభావం ప్రకటించారు. ఈ సమావేశంలో కొత్త సంఘం అధ్యక్షులు వెంకట్, సంఘ ప్రతినిధులు ఉప్పల రాజలింగం, వెంకట్రావు రామకృష్ణ కృష్ణాజి నాగేశ్వరరావు దుగ్గిరాల కృష్ణ బి రమేష్ తో పాటు వైసిపి నాయకులు నెహ్రూ తదితరులు పాల్గొన్నారు.